క్లుప్తంగా

ఓపెన్ హౌస్



గీసుకొండ : మండలంలోని శాయంపేటహవేలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం చైల్డ్ హెల్ప్‌లైన్(1098) ఓపెన్ హౌస్ నిర్వహించింది. హెల్ప్‌లైన్ మండల కోఆర్డినేటర్ నిర్మలామేరి పాల్గొని బాలల సంరక్షణ, భద్రత, జీవించే,రక్షణ పొందే హక్కులను వివరించారు. ఓపెన్ హౌస్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కవయిత్రులకు నివాళి



నర్సంపేట : కవయిత్రులు బైరి ఇందిర, డాక్టర్ కందాల శోభారాణి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా లీడ్ లైబ్రరీ అండ్ లిటరరీ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం వారికి కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవి, లీడ్ లైబ్రరీ వ్యవస్థాపకుడు కాసుల రవికుమార్ మాట్లాడుతూ కందాల శోభారాణి నిరుపేద కుటుంబం నుంచి వచ్చి పీహెచ్‌డీ పూర్తి చేయడంతో పాటు కాకతీయ యూనివర్సిటీలో అధ్యాపకురాలిగా ఎదిగారన్నారు. మానవ హక్కుల కార్యకర్త, వ్యాసకర్త, రచయిత్రిగా ఎందరో మన్ననలు పొందారని తెలిపారు. గజల్ ప్రక్రియలో విశేషమైన ప్రతిభ కనబర్చిన కవయిత్రి బైరి ఇందిర క్యాన్సర్‌తో మరణించడం విషాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో శోభారవికుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు

నెక్కొండ : ఆత్మ రక్షణకు కరాటే ఎంతగానో దోహదపడుతుందని స్థానిక విద్యోదయ గురుకుల పాఠశాల కరస్పాండెంట్ చల్లా నాగార్జున్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన రామారపు రిత్విక్‌ను పాఠశాల యాజమాన్యం అభినందించింది. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చల్లా పారిజాతం, విద్యార్థి తల్లిదండ్రులు రామారపు శిరీష, రాము, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్ ఆవరణలో సోమవారం మెడిసిన్, ఐఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులను సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి సన్మానించి, చేయూత నిచ్చారు. ఒక్కొక్కరికి మెమొంటోతో పాటు రూ. 5 వేల చొప్పున రూ. 20 వేలు అందించారు. సన్మానించిన వారిలో హెచ్ఎం అండెం కర్ణాకర్‌రెడ్డి, జక్కుల జగదీశ్వర్, రమేష్, వేణు, ప్రదీప్, కృష్ణమోహన్, బద్రు, విష్ణు, నవీన్, ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య

ఖానాపురం : ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని బుధరావుపేటలో మన ఊరు–మనబడి పథకంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో రూ.38లక్షలతో నూతనంగా నిర్మించిన భవనాలను సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ ప్రకాశ్‌రావు, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి, సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, ఎంపీడీఓ సుమనవాణి, ఏఈ శోభన్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, పసునూరి వెంకటేశ్వర్లు, వల్లెపు శ్రీనివాస్, ఎంపీటీసీలు, సర్పంచ్, అధికారులు, నాయకులు ఉన్నారు.

పరామర్శ

నర్సంపేట రూరల్/దుగ్గొండి: నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన జనగాం లచ్చమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. కాగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్ గోడిశాల మమత, కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు. దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన బైగాని వీరస్వామి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎమ్మెల్యే ఆయనను పరామర్శించారు.

నాడెం శాంతికుమార్ పరామర్శ

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ముత్తోజిపేటకు చెందిన కీసరి భరత్ తండ్రి కీసరి సతీష్ ఇటీవల మృతిచెందాడు. సోమవారం సతీష్ చిత్రపటానికి పూలమాల వేసి వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు నాడెం శాంతికుమార్ నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు నూనె నర్సయ్య, నాయకులు జిల్లాపెల్లి దినేష్, నాడెం సారంగం, కడారి కుమారస్వామి, కీసరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు అప్పుల తిప్పలు

- పంచాయతీలకు నిధులు నిలిపివేత
- ఆత్మహత్యలే శరణ్యమంటున్న పాలకులు



నల్లబెల్లి గ్రామ పంచాయతీ

నల్లబెల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం, ఎస్ఎఫ్‌సీ నిధులను నిలిపివేసింది. కేంద్ర ప్రభుత్వం 11 నెలలకు సంబంధించి 15వ ఆర్థిక సంఘం, రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎఫ్‌సీ నిధుల 6నెలలకు విడుదల చేయడం లేదు. దీంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదు. పంచాయతీ కార్మికులకు జీతాలు అందించకపోవడంతో పస్తులుండాల్సిన దుస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన 6 నెలలకు సంబధించిన నర్సంపేట డివిజన్‌లో ఎస్ఎఫ్‌సీ నిధులు రూ.15.42 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. అత్యవసర పనులు చేపట్టేందుకు సర్పంచ్‌లు అప్పులు తెచ్చి చేసిన పనులకు వడ్డీలు చెల్లించలేని దుస్థితి నెలకొందని వాపోతున్నారు.

విడుదలైన నిధులు సగమే..

నర్సంపేట నియోజకవర్గంలో 179 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ పంచాయతీలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాల్సి ఉంది. కానీ 2022–23 ఏడాదికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 6 నెలలు, కేంద్ర ప్రభుత్వం 11 నెలలుగా నిధుల నిలిపి వేసింది. ఈ నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తే వాటితో గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఉపయోగించవచ్చని భావించారు. కానీ గ్రామ పంచాయతీలకు నిధులు జమచేయడంలేదు. అంతేకాకుండా గతంలో గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన నిధులు ఖాతాల్లో ఉన్నాయి.ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టగా.. ప్రభుత్వం జీపీ ఖాతాలకు ఫ్రీజింగ్ విధించింది. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించడానికి ట్రెజరీ కార్యాలయానికి చెక్కులు పంపించగా అవి పెండింగ్‌లోనే ఉన్నాయి. నెలల తరబడి నిధులు విడుదల కాక.. అయిన నిధులు ఫ్రీజింగ్‌లో విధిస్తుండడంతో బిల్లుల చెల్లింపు పెండింగ్‌లో ఉంటున్నాయని సర్పంచ్‌లు వాపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, విడుదలైన నిధులను డ్రా చేయడానికి అవకాశం కల్పించాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు కోరుతున్నారు.

బిల్లులు చెల్లించాలి



జీపీలకు నిధులు విడుదల చేసి గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు జమ చేస్తాయని నమ్మి సర్పంచ్‌లు అప్పులు చేసి అధికారులు చెప్పిన పనులు చేశారు. మూడేళ్లుగా గ్రామ పంచాయతీలకు సగం నిధులు కూడా జమ చేయడం లేదు. ఎమ్మెల్యే పెద్ది సర్పంచ్‌ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసువెళ్లి పరిష్కరించాలి.

-నానబోయిన రాజారాం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు

మొత్తం నిధులు జమ చేయాలి



గ్రామ పంచాయతీలకు పూర్తి స్థాయిలో నిధులు చెల్లించడంలేదు. మార్చి నెలతో ఈ ఏడాది ముగిస్తే నిధులు లాప్స్ అవుతాయి. ఇదే జరిగితే సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఉంది. పంచాయతీల నిర్వహణ భారంగా ఉంది. అప్పులు తెచ్చి పనులు చేశాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి సర్పంచ్‌లకు అండగా నిలవాలి.

- గొనే శ్రీదేవి, సర్పంచ్, నాగరాజుపల్లి

నిధులు రావాల్సి ఉంది



గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం, ఎస్ఎఫ్‌సీ నిధులు విడుదల కావాల్సి ఉంది. గ్రామ పంచాయతీల్లో నిధుల సమస్య ఉంది. అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వాలు నిధులు విడుదల చేయగానే బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటాం.

- కూచన ప్రకాశ్, మండల పంచాయతీ అధికారి

హామీలు అమలు చేయకపోవడం అన్యాయం



నర్సంపేట: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు



గీసుకొండలో..



దుగ్గొండి: వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నర్సంపేట : ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రభుత్వ పతనం తప్పదని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి హెచ్చరించారు. ఈ మేరకు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి వరంగల్‌లో బస చేసి పేదలందరికి జీవో 58ప్రకారం ఇంటి పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని బహిరంగంగా ప్రకటించిన ఇప్పటి వరకు ఆచరణకు నోచుకోలేదన్నారు. 33జిల్లాలు ఏర్పాటు చేసి ఒక వరంగల్ జిల్లా తప్ప మిగతా అన్ని జిల్లాల్లో జిల్లా పాలనాధికారుల కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. వరంగల్ ప్రజలు మాత్రం పక్క జిల్లా హన్మకొండలో ఉన్న వరంగల్ జిల్లా కార్యాలయానికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారంగా నిరుద్యోగ భృతి చెల్లించాలని, పోడు భూముల అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ)డివిజన్ నాయకులు గాదగోని బాబు, అనుమాల రమేష్, కౌట్టి సదానందం, రమేష్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు, ఇంటి బంధు ఇవ్వాలి

సంగెం : అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి బంధు పథకం ద్వారా రూ.10 లక్షలు అందజేయాలని ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. సోమవారం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ రాజేశ్వర్‌రావుకు అందజేశారు. కార్యక్రమంలో రాంచందర్, శ్రీను, సాంబయ్య, రవి, జితేందర్, రమేష్, స్వరూప, కుమారస్వామి, కరీంబీ, జుబేదా, హాజియా తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

గీసుకొండ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎంసీపీఐ(యూ) నాయకులు, కార్యకర్తలు సోమవారం గీసుకొండ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పార్టీ మండల కార్యదర్శి కందికొండ కుమారస్వామి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కనకం సంధ్య, మండల సహాయ కార్యదర్శి గూడ సురేశ్, రజిత, మాధవి, స్వరూప పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

దుగ్గొండి : వరంగల్ జిల్లా పాలన కార్యాలయాన్ని అజాంజాహీ మిల్లు గ్రౌండ్‌లో నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఎంసీపీఐ(యూ) నాయకులు తహసీల్దార్ సంపత్‌కుమార్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. ఎన్నికల హామీ ప్రకారం కొత్త జిల్లాలకు కార్యాలయాలను నిర్మించాలని, పేదల స్వాధీనంలో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని, ఇంటి బంధు పథకం ప్రవేశపెట్టి పేదలకు రూ.10లక్షలు ఇవ్వాలి. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లబోయిన రాజు, నాగెల్లి కొంరయ్య, పేరబోయిన చేరాలు, ఐలయ్య, చందర్ రావు, సమ్మయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన వేల్పుల సోమయ్య ఇటీవల మృతిచెందాడు. కాగా అంబేడ్కర్ సంఘం నాయకులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, రూ.5వేలను అందించారు. నాయకులు గారె కిరణ్, గారె కరుణాకర్, గారె రాజు, తాటికాయల సైదులు, గారె రమేష్, వేల్పుల అనిల్, సాయిలు, గారె కృష్ణ, మూడు రాజు, చిన్న రాజు పాల్గొన్నారు.

నమూనాల ప్రదర్శన

వరంగల్ (పర్వతగిరి) : విద్యార్థులు బాల్యం నుంచే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని విజ్ఞాన భారతి విద్యాలయం కరస్పాండెంట్ అక్కినపల్లి సతీష్‌కుమార్ సూచించారు. ఈ మేరకు మండలంలోని చింతనెక్కొండలోని విజ్ఞాన భారతి విద్యాలయంలో సోమవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు సైన్స్ నమూనాలను ప్రదర్శించారు.

చెక్కుల పంపిణీ

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు, మైలారం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, చెక్కులను జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ సోమవారం పంపిణీ చేశారు. యాదగిరిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నేమ్ బోర్డ్ ధ్వంసం

చెన్నారావుపేట : మండలంలోని కాల్‌నాయక్ తండాలో గుర్తు తెలియని వ్యక్తులు అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కల వివరాలు తెలిపే నేమ్ బోర్డ్‌ను ధ్వంసం చేశారు. పంచాయతీ కార్యదర్శి వికాస్ సోమవారం విలేకరులతో మాట్లాడారు. గతంలో కూడా రెండు నేమ్ బోర్డులను ధ్వంసం చేశారని, పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు.

నలుగురిపై కేసు

చెన్నారావుపేట : మండలంలోని బోజేర్వు గ్రామానికి చెందిన ఓ వివాహ వేడుకలో పలు గ్రామాలకు చెందిన అఖిల్, చందు, శివ, ఈశ్వర్‌లు గొడవ పడ్డారు. దీంతో పెళ్లి కూతురు తల్లి ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఫీజు చెల్లించలేదని వీడియో వైరల్..

నెక్కొండ : మండలంలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన జిల్లా రాజశేఖర్ కుమారుడు వర్షిత్ స్థానిక ఆర్డీఎఫ్ పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్నాడు. అయితే విద్యార్థి ఇంటి వద్ద ఉండగా గమనించిన ఓ వ్యక్తి వర్శిత్‌తో మాట్లాడుతూ వివరాలను అడుగగా ఫీజు చెల్లించక పోవడంతో టీచర్ పాఠశాల నుంచి పంపినట్లు చెప్పాడు. ఇదంతా వీడియో రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా వైరల్‌గా మారింది. ఈ విషయమై విద్యార్థి తండ్రిని వివరణ కోరగా ఇంటి వద్ద ఉన్న తన కుమారుడిని అడిగిన వివరాలున్న వీడియో తీసిన విషయం తెలియదన్నాడు. పాఠశాల యాజమాన్యం ఎప్పుడు ఫీజు విషయంలో ఇబ్బందులకు గురి చేయలేదని ఆయన చెప్పుకొచ్చారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా ఇదంతా ఫేక్ వీడియో అని, విద్యార్థి పాఠశాలకు రాకపోవడానికి ఫీజుకు సంబంధం లేదని వివరణ ఇచ్చారు.

లక్ష్మీనర్సింహస్వామికి ప్రత్యేక పూజలు



పూజలో పాల్గొన్న తహసీల్దార్, ఎంపీడీఓ కిషన్

రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లిలో సోమవారం లక్ష్మీనర్సింహస్వామి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ఠలో తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, నయాబ్ తహసీల్దార్ సూర్య, ఎంపీఓ తుల రామ్మోహన్, ఏపీఓ కుమార్‌గౌడ్, సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, వశపాక కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

రాయపర్తి మండలంలోని తిర్మలాయపల్లిలో నిర్మించిన లక్ష్మీనర్సింహస్వామి ప్రతిష్ఠకు సోమవారం బీఆర్ఎస్ నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి–ఉషశ్రీ దంపతులు రూ.1,25,116లను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



నర్సంపేట : టాస్ వేసి క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



నల్లబెల్లి: కబడ్డీ ఆడుతున్న పెద్ది స్వప్న

నర్సంపేట/ దుగ్గొండి/ నెక్కొండ/ నల్లబెల్లి/ చెన్నారావుపేట/ ఖానాపురం : క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో నియోజక వర్గాలలోని ఆయా మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడోత్సవాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన క్రీడాకారులతో డివిజన్ స్థాయిలో క్రీడోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నర్సంపేటలో నిర్వహిస్తున్న మహిళా క్రీడోత్సవాలు రాష్ట్రానికే ఆదర్శమన్నారు. ప్రజాప్రతినిధులు క్రీడోత్సవాల్లో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఆయా మండలాల ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పీఏసీఎస్ చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులకు హాజరు కావాలి

చెన్నారావుపేట: పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులకు తప్పని సరిగా హాజరు కావాలని మండల ఇంటర్నల్ టీం అధికారులు ఫ్లోరెన్స్, పాపమ్మ అన్నారు. ఈ మేరకు మండలంలోని చెన్నారావుపేట, ఉప్పరపల్లి, పాపయ్యపేట గ్రామాల పాఠశాలలో రికార్డులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు రావడానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. టీం సభ్యులు రవి, జగన్మోహన్, రవిందర్, సంతోష్‌కుమార్, ఇంద్ర కర్ణాకర్‌రెడ్డి, హెచ్‌ఎంలు రజిని, కిషోర్, శ్రీనివాస్‌రెడ్డి, అనుపమ, నిర్మలదేవి, విజయలక్ష్మి, సరోజ, శ్రీనివాస్, బాలాజీరావు, రవికుమార్, ఉమారాణి, మాధవి, సుందర్, రమణారావు, వేణు, స్వామి, బాలు ఉన్నారు.

మానవత్వం చాటిన ఆర్టీసీ కండక్టర్



ప్రయాణికురాలికి సపర్యలు చేస్తున్న కండక్టర్

నర్సంపేట : వరంగల్ నుంచి నర్సంపేట వైపు వస్తున్న ఆర్టీసీ బస్సులో ఓ మహిళ ఆదివారం రాత్రి ప్రయాణం చేస్తోంది. ఈ క్రమంలో ఆమె ఉన్నట్టుండి కూర్చున్న సీటులో సొమ్మసిల్లి పడిపోయింది. ఛాతిలో మంట అంటూ ఆమె దుఃఖిస్తున్న తీరును బస్సు కండక్టర్ అమిరిశెట్టి రమాదేవి గమనించింది. వెంటనే అప్రమత్తమైన కండక్టర్ తన చేతులతో ఆ మహిళ ప్రయాణికురాలి గుండెవద్ద నిమురుతూ ధైర్యం చెప్పింది. నీళ్లు తాగించి సపర్యలు చేసింది. డ్రైవర్‌ను వేగంగా వెళ్లాలని చెప్పి ప్రయాణికురాలి బంధువులకు సమాచారం అందించింది. నర్సంపేట బస్టాండ్‌కు బస్సు చేరుకోగానే ఆమెను బంధువులు ఆస్పత్రికి తరలించారు. నర్సంపేట పట్టణం సర్వాపురం గ్రామానికి చెందిన సరోజనగా గుర్తించారు. దీంతో మానవత్వం చాటిన కండక్టర్ రమాదేవిని బస్సులో ఉన్న ప్రయాణికులు అభినందించారు.

కొమ్మాల జాతరను విజయవంతం చేయాలి

- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుకొండ: కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలోని తన నివాసంలో వచ్చే నెల 13 వరకు నిర్వహించనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలు, 7 నుంచి జరిగే జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు. కొత్తగా ఏర్పాటయ్యే ఆలయ అభివృద్ధి కమిటీ, అర్చకులు, అధికారులు భక్తుల సేవలో తరించాలన్నారు. ఆలయ అభివృద్ధి కోసం రూ.2.50కోట్లతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కోరిన విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ఈఓ శేషగిరి, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, అర్చకులు రామాచారి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, సర్పంచ్‌లు అంకతి నాగేశ్వర్‌రావు, పూండ్రు జయపాల్‌రెడ్డి, నాయకులు వీరాటి రవీందర్‌రెడ్డి, చింతం సదానందం, మండల రవి, స్వామిచౌహాన్, జయేందర్‌రెడ్డి, గడ్డమీది కుమారస్వామి, దనేకుల వెంకటేశ్వర్లు, బాలరాజు, రవి, బొనగాని రాజ్‌కుమార్, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి



నర్సంపేట: మాట్లాడుతున్న యార ప్రశాంత్



నర్సంపేట రూరల్: బిట్స్ కళాశాల వద్ద నినాదాలు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు



నర్సంపేటలో విద్యార్థుల మానవహారం



నర్సంపేట: కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న విద్యార్థి, ప్రజా సంఘల నాయకులు

కేఎంసీ విద్యార్థిని ప్రీతి, రక్షితల మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద సోమవారం సాయంత్రం వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మహత్యకు కారకులైన నిందితులపై తక్షణమే న్యాయ విచారణ చేసి బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్, ఏబీవీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొట్ల నరేష్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కట్ల రాజశేఖర్, టీఎస్ఎస్ఎఫ్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి నాయక్, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కల్లెపల్లి ప్రణయ్‌దీప్, వాసునాయక్ పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సమావేశంలో మాట్లాడుతున్న కవిత



మాట్లాడుతున్న జాటోత్ శ్రీనివాస్‌నాయక్

డ్రెయినేజీ పనులు ప్రారంభం



చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్ గ్రామంలో డ్రెయినేజీ పనులను ఎంపీటీసీ కడారి సునీతసాయిలు, సర్పంచ్ సిద్దన రమేష్, సొసైటీ చైర్మన్ మురహరి రవి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంపీటీసీ నిధుల నుంచి రూ. 2.30 లక్షలు మంజూరు కావడంతో నర్సంపేట–నెక్కొండ ప్రధాన రహదారి వెంట ఎస్సీ కాలనీ వరకు డ్రెయినేజీ పనులు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అమ్మ రాజేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నార్లపురపు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి జన్ను నరేష్, అమ్మ ఐలయ్య, గోవింద్, సంపత్, సాంబయ్య, తదితరులు ఉన్నారు.